

# సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఆవిష్కారం

- బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పుల తెలంగాణ మారింది
- ప్రజలు తప్పు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం
- కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి
- పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు
- ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబురాలు
- కేక్ కటింగ్, సోనియమ్మకు పాలాభిషేకం చేసిన నూకల



**కొత్తగూడెం, జూన్02(కెరటం ప్రతినిధి)**

సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఆవిష్కారం అయ్యిందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పుల తెలంగాణ మారిందని, ప్రజలు తప్పు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ కార్యాలయంలో జాతీయ జెండాను పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కటింగ్, సోనియమ్మకు పాలాభిషేకం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబురాలు నిర్వహించుకొని మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఆవిష్కారం అయిందని, పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణని అప్పుల తెలంగాణ చేసారని ప్రజలు తప్పు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, ఉద్యమ కారులకు ఏ హామీలైతే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందో త్వరలోనే నెరవేరుతాయాని, మరో పది సంవత్సరాలు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, ఐఎన్‌టియూసి నాయకులు ఎస్.ఏ జలీల్, కాల్వ భాస్కర్, జమ్ముల సీతారాం రెడ్డి, బట్టు మురళి నాయక్, బద్ది కిషోర్, దొప్పలపూడి సురేష్, చింతా నాగరాజు, ఖాజామియా, గద్దల రమేష్ , బి.ఎన్ చారి, కొమర్రాజు విజయ్,ఆవుల మధు, బాబు,లక్ష్మీరెడ్డి, ఓలపల్లి రాంబాబు, కట్టా సోమయ్య, సాంబయ్య, రాము నాయక్,బాలు నాయక్ నల్లమల సత్యం, కిలారు నాగ మల్లేశ్వర రావు,భార్గవ్, నందిని, బాలు నాయక్, సూర్య, రఫీ,వేమా రాంబాబు, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.





## 'బీమా బైపాస్ సర్జరీ'తో అనారోగ్య సమస్యలు స్వల్పం

- ఈ సర్జరీలో ఛాతీలో ఒక చిన్న కోత చాలు
- ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం ఉండదు
- డాక్టర్ ప్రతీక్ భట్నాగర్

**హైదరాబాద్, జూన్02(కెరటం ప్రతినిధి)**



'బీమా బైపాస్ సర్జరీ'తో అనారోగ్య సమస్యలు స్వల్పంగా ఉంటాయని డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ హార్ట్ ఫౌండేషన్ చైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ తెలిపారు. డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని హెూటల్ తాజ్ కృష్ణలో లైవ్ ఇన్ బాక్స్ బీమా బైపాస్ సర్జరీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సదస్సును ముఖ్య అతిగా విచ్చేసిన లతమ ఫౌండేషన్ చైర్ పర్సన్ మాధవీలత కొంపెల్ల ప్రారంభించారు. రెండు రోజుల ఈ కాన్ఫరెన్స్ సోమవారం కూడా జరగనుంది. ఈ సందర్భంగా ప్రతీక్ మాట్లాడుతూ బీమా అనగా బిలటేరియల్ ఇంటర్నల్ మమ్మరీ అర్టరీ అన్నారు. కాలు వాపు లేదా ఇన్ఫెక్షన్ ఉండదన్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా బీమా బైపాస్ సర్జరీ చేయడం వల్ల బ్రెయిన్ 'స్ట్రోక్', కిడ్నీ దెబ్బతినడం, రక్తస్రావం జరిగే ప్రమాదం చాలా తక్కువ అన్నారు. ఈ సర్జరీ తర్వాత నాలుగు రోజులలో రోగులు మెట్లు ఎక్కడానికి సిద్ధంగా ఉంటారన్నారు.

బీమా బైపాస్ సర్జరీ 90 శాతం రోగులలో ఇరవై ఏళ్ల తర్వాత కూడా పని చేస్తుందని తెలిపారు. సంప్రదాయ బైపాస్ సర్జరీ సాధారణంగా పదేళ్లు పని చేస్తుందన్నారు. బీమా బైపాస్ సర్జరీలో ఛాతీలో చిన్న కోతతో సరిపోతుంద న్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం ఉండదన్నారు. ఇది కాస్మెటిక్గా కూడా ఉత్తమమైన బైపాస్ సర్జరీ అన్నారు. కాళ్లు లేదా చేతులపై ఎటువంటి కోతలు ఉండవన్నారు. బీమా బైపాస్ సర్జరీని విస్తృతంగా ఉపయోగించడం వల్ల కుటుంబాలపైనా ప్రభుత్వంపైనా ఆర్థిక భారం కూడా తొలగిపోతుందన్నారు. ఎందుకంటే, దీని దీర్ఘకాలిక ప్రయోజనాలు అటువంటివన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లతమ ఫౌండేషన్ చైర్ పర్సన్ మాధవీలత కొంపెల్ల మాట్లాడుతూ డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ హార్ట్ ఫౌండేషన్ సేవలు ఎనలేనివన్నారు. అంతర్జాతీయ సదస్సు నిర్వహణపై ప్రశంసలు కురిపించారు. భారతదేశంలోని ప్రముఖ సర్జన్ల భాగస్వామ్యంతో ఈ సాంకేతికతను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఇది రోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. శస్త్రచికిత్స నిపుణులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంచు కోవాలన్నారు. అర్హులైన పేద రోగులను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు.

**సీనియర్ శస్త్రచికిత్స నిపుణులు రాక**

బీమా బైపాస్ సర్జరీ గురించి తెలుసుకోవడానికి దేశవ్యాప్తంగా అనేక మంది సీనియర్ శస్త్రచికిత్స నిపుణులు హాజరయ్యారు. ఆస్ట్రేలియా, కెనడా, యూఎస్ఏ నుంచి కూడా బీమా బైపాస్ సర్జరీ నిపుణులు విచ్చేశారు. వీరిలో ప్రొఫెసర్ మైఖేల్ వల్లేలీ, ప్రొఫెసర్ పిరోజ్ దేవియర్వాలా, ప్రొఫెసర్ డేవిడ్ గ్లినూర్, ప్రొఫెసర్ మారియో గౌడినో ఉన్నారు.

# ఘనంగా పదేండ్ల పండుగ

**కొత్తగూడెం, జూన్02(కెరటం ప్రతినిధి)**

ఏరియా వర్క్ షాప్ నందు వర్క్ షాప్, హెచ్.ఓ.డి, టీ.శ్రీకాంత్ ఆదేశానుసారం 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్.ఓ.డి, ఉపేందర్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొన్నారు, వక్తలు మాట్లాడుతూ ఘన చరిత్ర ఉన్న తెలంగాణ 10 సంవత్సరాలు పూర్తిచేసుకుని 11వ ఆవిర్భా దినోత్సవం జరుపుకుంటున్నందుకు సంతోషంగా ఉందని, ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి అమరులైనారు, వారి త్యాగ ఫలితమే తెలంగాణ రావడానికి ముఖ్య కారణమని, ఈరోజు తెలంగాణ ఆవిర్భ దినోత్సవం జరుపుకుంటున్నాం, వారిని స్మరించుకుంటూ రాబోయే రోజులలో బంగారు తెలంగాణగా అభివృద్ధి పథంలో నడిపించాలని రాబోయే తరాలకు తెలంగాణ గురించి చేసిన త్యాగాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఇంచార్జ్ సూపర్వైజర్ వై.రవి,ఆఫీస్ సూపర్డెంట్ సూర్యప్రభ,



జూనియర్ అసిస్టెంట్ ఉపేందర్, యాక్టింగ్ ఫోర్ మెన్ యాకువుద్దీన్, పోచం శ్రీనివాస్, శ్రీకాంత్ శర్మ ,అలీ బేగ్, ప్రసాద్, సురేష్,,కొండల్, బాబుద్దిన్, రియాజ్ ఎస్.కె, ఎండి రహీం,రాంధానీ, రాజ్ కుమార్, హరీష్, వెంకటేశ్వర్లు, సేవాక్, పుల్లయ్య, పద్మావతి, వాసంతిక, ఉమా స్పందన, ఎలక్ట్రికల్ అప్రెంటిస్, పురుషోత్తం, నయీమ్, సంపత్, ఉమా, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.